జిల్లా కేంద్రం మార్పునకు నిరసనగా నేడు ర్యాలీ

ప్రజాశక్తి-రాయచోటి

రాయచోటి జిల్లా కేంద్రాన్ని మదనపల్లికి తరలించడాన్ని వ్యతిరేకిస్తూ రాయచోటి ముస్లిం మైనార్టీ నాయకులు నిరసన కార్యక్రమానికి పిలుపునిచ్చారు. బుధవారం రాయచోటి జామియా మస్జీద్ గవర్నమెంట్ సర్కాజీ షర్ఫుద్దీన్ మీడియాతో మాట్లాడుతూ శుక్రవారం మధ్యాహ్నం నమాజ్ అనంతరం ఠాణా సర్కిల్ నుంచి రాయచోటి తాహశీల్దార్ కార్యాలయం వరకు భారీ శాంతి ర్యాలీ నిర్వహించను న్నట్లు తెలిపారు. కుల, మత, పార్టీలకు అతీతంగా రాయచోటి ప్రాంత ప్రజలు పెద్ద ఎత్తున ఈ ర్యాలీలో పాల్గొని తహశీల్దార్‌కు వినతిపత్రం అందజేయనున్నట్లు పేర్కొన్నారు. రాయచోటిని జిల్లా కేంద్రంగా ప్రకటించాలి లేదా రాయచోటిని కడప జిల్లాలో కలపాలన్న రెండు డిమాండ్లలో ఏదో ఒకటిని ప్రభుత్వం తక్షణమే అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ రెండు డిమాండ్లలో ఏదో ఒకదానిపై ప్రభుత్వం నిర్ణయం తీసుకునే వరకు తమ ఉద్యమం కొనసాగుతుందని, ప్రజల ఆకాంక్షలను విస్మరిస్తే పోరాటాన్ని మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు. సమావేశంలో మైనార్టీ నాయకులు పాల్గొన్నారు.

జిల్లా కేంద్రం మార్పు.. రాయచోటిలో నిశ్శబ్దం

- కనిపించని నూతన సంవత్సరం వేడుకలు
- వేడుకలకు దూరంగా రాజకీయ పార్టీలు
- బోసిపోయిన ప్రభుత్వ కార్యాలయాలు
- ఆశించినమేర సాగని వ్యాపారాలు

ప్రజాశక్తి - రాయచోటి అర్బన్

నిన్నటివరకు సందడిగా ఉన్న రాయచోటి పట్టణం అన్నమయ్య జిల్లా కేంద్రంను మదనపల్లెకు మార్పు చేయడంతో నూతన సంవత్సరం రోజున నిశ్శబ్దం ఆవహించింది. కొత్త సంవత్సరం రోజున జరిగే వ్యాపారాలు పూర్తిగా డీలాపడిపోగా, నేతలను కలిసే పార్టీనేతలు, అనుచరులు అడ్రస్సు కనిపించకపోవడం, జిల్లా కేంద్రానికి ఉద్యోగులంతా తరలి వెళ్లిపోవడంతో పట్టణంలో నూతన సంవత్సర శోభ కనిపించడం లేదు. ముఖ్యంగా బోసి పోయి కనిపిస్తున్న తాజాపాత కలెక్టరేట్ భవనం బోసిపోవడం ప్రజలకు బాధను కలిగిస్తోంది. నూతన సంవత్సరం రోజున కొనుగోలు దారులతో కిటకిటలాడే పూలు, పండ్లు, కేక్‌ల తయారు చేసే బేకరిలు,హొటళ్ళు తదితరాలు ఆశించినమేర వ్యాపారాలు సాగక పోవడంతో వ్యాపారులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. నూతన సంవత్సరాన్ని పురస్కరించుకుని అన్ని శాఖల ప్రభుత్వ, ప్రయివేటు ఉద్యోగులు తమ ఉన్నతాధికారులను కలుసుకుని పూలమాలలు వేయడమో, పూలబోకెలు అందచేయడం, పలురకాల పండ్లును ఇవ్వడం ద్వారా నూతన సంవత్సర శుభాకాంక్షలు తెల్పడం ఆనవా యితీగా వస్తోంది. గత దశాబ్దకాలంగా ఇదే ఆనవాయితీ రాజకీయపార్టీల కార్య కర్తలు, నేతలు అవలంబిస్తూ వస్తున్నారు. కొత్త సవంత్సరం వస్తోందంటే చాటు పట్టణంలోని పూలు,పండ్లు, కేక్‌ల దుకాణాలు, హోటళ్ళు కిలకిటలాడేవి. నాయకుల కార్యాలయాలు, ప్రభుత్వ కార్యాలయాలు శుభాకాంక్షలు తెల్పేందుకు వచ్చిన వారితో కళకళలాడుతూ ఉండేవి. కాగా మూడు రోజుల క్రితం కూటమి ప్రభుత్వం అన్నమయ్య జిల్లా కేంద్రాన్ని రాయచోటి నుండి మదనపల్లెకు తరలించడంతో రాయచోటిలో రాజకీయ దుమారం లేచింది. ప్రభుత్వ చర్యపై నియోజకవర్గ ప్రజలు మండిపడ్డారు. మరికొందరు ప్రభుత్వ నిర్ణయాన్ని తీవ్రంగా వ్యతికేకించలేక, బహిరంగంగా మాట్లాడలేక మిన్నకుండిపోతున్నారు. మొత్తం మీద తమ ఊరిలో ఉన్న జిల్లా కేంద్రంను మరోచోటుకు తరలించడం మనుషుల మనస్సుల్లో కలతను రేపింది. బాధను నింపిందనడంలో సందేహంలేదు.పరిస్థితిని గమనించిన అన్ని రాజకీయ పార్టీల బడానేతలు నూతన సంవత్సర వేడుకలను నిర్వహించడం లేదంటూ తమపార్టీల శ్రేణులకు ముందస్తుగా తెలియచేసి ప్రజలకు అందుబాటులో లేకుండి వెళ్ళిపోయారు. అన్ని రాజకీయపార్టీల కార్యాలయాలులో కార్యకర్తల సందడి కరువైంది. ఇదే సమయంలో అధికారుంంతా జిల్లా కేంద్రానికి తరలివెళ్ళడంతో కార్యాలయాలు బోసిపోయాయి. అంతంత మాత్రం విక్రయాలతో పూలు, పండ్లు, కేక్‌ల దుకాణాలు వెలవెలబోయి వ్యాపారులు తల్లడిల్లిపోతున్నారు. ప్రజల మనస్సుల్లో జిల్లా కేంద్రం తరలిపోయిందన్న బాధ గూడుకట్టుకోవడంతో రాయచోటిలో చాలావరకు నిశ్శబ్దం ఆవహించింది.

కొనుగోళ్లు లేక వెలవెలబోతున్న పూల అంగళ్లు

కొత్తసంవత్సరం రోజున బోసిపోయిన టిడిపి కార్యాలయం

జనం లేక మూతపడిన కాంగ్రెస్ కార్యాలయం

జిల్లా అభివృద్ధికి సహకరించండి

- కలెక్టర్ నిశాంత్ కుమార్
- మదనపల్లె నుంచి పరిపాలన ప్రారంభం

ప్రజాశక్తి-మదనపల్లె అర్బన్

జిల్లా అధికారులు అందరూ సమన్వయంతో పనిచేసి జిల్లాకు కేటాయించిన లక్ష్యాలను పూర్తి చేయాలని కలెక్టర్ నిశాంత్ కుమార్ అన్నారు. కలెక్టర్ నిశాంత్ కుమార్ మదనపల్లె నుంచి పరిపాలన ప్రారంభించారు. అన్నమయ్య జిల్లా కేంద్రంగా మదనపల్లెను ప్రభుత్వం ప్రకటించిన విషయం తెలిసిందే. గురువారం ప్రత్యేక పూజలు నిర్వహించిన కలెక్టర్ తన ఛాంబర్‌లో పరిపాలన ప్రారంభించారు. ఈ సందర్భంగా వేద పండితులు వేదమంత్రాలతో అన్నమయ్య జిల్లా నూతన కలెక్టరేట్‌లోకి కలెక్టర్‌కు స్వాగతం పలికారు. అనంతరం మదనపల్లి ఎమ్మెల్యే షాజహాన్‌బాషా, సంయుక్త కలెక్టర్ ఆదర్శ రాజేంద్రన్, ఎస్‌పి ధీరజ్ కునుబిల్లి, మదనపల్లి సబ్ కలెక్టర్ చల్లా కళ్యాణి, డిఆర్‌ఒ మధుసూదన్ రావు, వివిధ శాఖల జిల్లా అధికారులు, కలెక్టరేట్ సిబ్బంది, కలెక్టర్‌ను కలిసి పుష్పగుచ్చాలు అందించి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఆంగ్ల నూతన సంవత్సరం 2026లో అన్నమయ్య జిల్లా సర్వతోముఖాభివృద్ధి చెందుతుందని ఆకాంక్షించారు. జిల్లా అభివృద్ధికి ప్రజాప్రతినిధులు కూడా సహకారం అందించాలని కోరారు.

ఫైల్‌పై సంతకం పెడుతూ పరిపానలను ప్రారంభిస్తున్న కలెక్టర్ నిశాంత్ కుమార్

ఇలాగైతే ప్రమాదాల నివారణ ఎలా..?

- చోద్యం చూస్తున్న పోలీసు, రవాణా, అధికారులు

పరిమితికి మించి ప్రయాణికులను ఎక్కించుకున్న ఆటో

ప్రజాశక్తి-వాల్మీకిపురం

నిత్యం రోడ్డుపై ఎక్కడో ఒక చోట ప్రమాదాలు చోటు చేసుకుంటూనే ఉన్నాయి. ప్రజల్లో మాత్రం అవగాహన రావడంలేదు. అవసరాలకు సమయం లేకనో దొరికిన వాహనాల్లో గమ్యస్థానం చేరాలనే ఉద్దేశంతో ప్రమాదాలను కొని తెచ్చుకుంటున్నారు. మండలంలో తరచూ ఎక్కడో ఒక చోట ప్రమాదాలు జరుగుతూనే ఉన్నాయి. కారణం వాహనాల్లో పరిమితికి మించి ప్రయాణికులను తరలించడమేనని పలువురు ఆరోపిస్తున్నారు. డబ్బుకోసం ఆశపడి అధిక లోడు వేసుకోవడమే కాకుండా డ్రైవర్‌కి ఒక పక్క ఒకరు, మరో పక్క ఇద్దరిని ఎక్కించుకొని ఆటోను కంట్రోల్ కూడా చేయలేని విధంగా ఆటోలు నడుపుతున్నారు. వెనుక వైపు సైతం నలుగురిని ఎక్కించుకోవడమే కాకుండా మధ్యలో ఉన్న చెక్కపై కూడా నలుగురిని, మధ్య సీటులో నలుగురిని ఎక్కించుకొని వారికి ఇష్టం వచ్చిన విధంగా పరిమితికి మించి ప్రయాణికులను ఎక్కించుకొని అతివేగంగా వెళ్తున్నారని ప్రయాణికులు వాపోతున్నారు. పరిమితికి మించి ఎక్కించుకొని అతి వేగంగా వెళ్తుండడంతో గుండెల్లో దడపుడతా ఉందని ప్రయాణికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. నిత్యం పాఠశాలలకు వెళ్లే విద్యార్థులు సైతం ఆటోల్లో ఎక్కువగా ప్రయాణిస్తుంటారు. అలాగే బైక్‌ల్లో నలుగురు, ఐదు మంది వెళ్తున్నారు. ఇలా ఒకటి కాదు రెండు కాదు నిత్యం రోజుకు పరిమితికి మించి వాహనాల్లో ప్రయాణికులను తరలిస్తుండడంతో ప్రమాదాలు సంభవిస్తున్నాయి. రవాణా అధికారులు, పోలీసులు నామమాత్రపు తనిఖీ చేస్తుండడంతోనే ప్రమాదాలు సంభవిస్తున్నాయని పలువురు ఆరోపిస్తున్నారు. అధికారులు, పోలీసులు ప్రత్యేకమైన చర్యలు చేపడితేనే ప్రయాణికుల ప్రాణాలు కాపాడవచ్చని ప్రజలు కోరుతున్నారు.

ప్రజలకు ఆరోగ్య రక్షణపై అవగాహన కల్పిస్తున్న వైద్య బృందం

వ్యాధుల నివారణకు ముందస్తు చర్యలు

ప్రజాశక్తి-పీలేరు

మంచి ఆరోగ్యం కోసం ముందస్తు నివారణ చర్యలు తీసుకోవడం చాలా అవసరమని తలుపుల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారులు డాక్టర్ చంద్రశేఖర్ నాయక్ తెలిపారు. గురువారం పీలేరు మండలం, ముడుపులవేముల సచివాలయ పరిధిలోని విద్యానగర్‌లో 'వ్యాధుల నియంత్రణ - ప్రజల మద్దతు' అనే అంశంపై ప్రజలకు అవగాహన కార్యక్రమం, ఉచిత వైద్య శిబిరాలు నిర్వహించారు. ఈ సందర్భంగా వైద్యులు మాట్లాడుతూ వ్యాధుల నియంత్రణకు ప్రజలు పరిసరాలు, వ్యక్తిగత శుభ్రతకు అధిక ప్రాధాన్యత ఇవ్వాలని, తినే తిండి, తాగే నీరు, సూచించిన సమయాల్లో చేతుల శుభ్రత పాటించడం వల్ల టైఫాయిడ్, డయేరియా, కామెర్లు, కడుపునొప్పి, జిగట విరేచనాలు, మొదలగు ఆరోగ్య సమస్యల నుండి మనల్ని మనం కాపాడుకోవచ్చని, డాక్టర్ ప్రజలకు తెలియజేశారు. కార్యక్రమంలో డిప్యూటీ హెచ్‌ఇఒ కొండయ్య, వైద్య సిబ్బంది శ్రీనివాసులు, వసుందర, రెడ్డెప్ప, నాగముత్యం, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

మదనపల్లె అభివృద్ధిలో మిషనరీల కృషి ఎనలేనిది

ప్రజాశక్తి-మదనపల్లె అర్బన్

మదనపల్లె అభివృద్ధిలో మిషనరీలు చేసిన సేవ, కృషి ఎనలేనిదని మదనపల్లె ఎమ్మెల్యే షాజహాన్‌బాషా పేర్కొన్నారు. నూతన సంవత్సరాన్ని పురస్కరించుకుని స్థానిక సిఎస్‌ఐ జెసిఎం చర్చిలో పాస్టర్ రెవరెండ్ డాక్టర్ ఆనందరావు ఆధ్వర్యంలో నిర్వహించిన ప్రత్యేక ఆరాధనకు ఎమ్మెల్యే షాజహాన్‌బాషా హాజరై క్రైస్తవులకు, పట్టణ ప్రజలకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ మదనపల్లె జిల్లా 114 ఏళ్ల కల అని, ఈ కలను సాకారం చేస్తూ సిఎం చంద్రబాబు మదనపల్లె జిల్లాను ప్రకటించడం హర్షించ దగ్గ విషయమన్నారు. మద్రాసు రాష్ట్రం ఏర్పడిన సమయంలో మదనపల్లి రెండో సబ్ డివిజనల్ కార్యాలయంగా ఉండేదని, 1911లోనే మదనపల్లె జిల్లా కావలసి ఉందన్నారు. కాలక్రమంలో వెనుకబడిపోవడం, ఆఖరికి 2024లో మదనపల్లె జిల్లాగా ఏర్పడడం ఇక్కడ ప్రాంత వాసుల అదృష్టమన్నారు. మదనపల్లెను అభివృద్ధి చేయడంలో మిషనరీలు కీలక పాత్ర పోషించారని, ఇక్కడికి వచ్చిన జాకబ్ ఛాంబర్లీన్ మదనపల్లిలో విద్య, వైద్యానికి అధిక ప్రాధాన్యత ఇచ్చి ఇక్కడ ప్రజలకు సేవ చేశారన్నారు. బిటి కాలేజ్, టిబిఆస్పత్రిని మిషనరీలే స్థాపించారన్నారు. మదనపల్లె ప్రజల అభివృద్ధి, సంక్షేమం కోసం మిషనరీలు ఎన్నో ఏళ్లు శ్రమించారన్నారు. కార్యక్రమంలో చర్చి సభ్యులు పాల్గొన్నారు.

వెంకటేశ్వర స్వామి సన్నిధిలో ఎస్‌పి దంపతులు

ప్రజాశక్తి-మదనపల్లె అర్బన్

పట్టణంలోని దేవళంవీధిలో శ్రీ ప్రసన్న వెంకటేశ్వరస్వామిని ఎస్‌పి ధీరజ్ కునుబిల్లి తన సతీమణితో కలసి దర్శించుకున్నారు. మదనపల్లె కేంద్రంగా అన్నమయ్య జిల్లా బుధవారం ఏర్పాటు కావడం తెలిసిందే. ఈ క్రమంలో గురువారం విధి నిర్వహణలో భాగంగా మదనపల్లెకు వచ్చిన ఎస్‌పి మొదట స్థానిక దేవలంవీధిలో ఉన్న శ్రీప్రసన్న వెంకటేశ్వర స్వామిని దర్శించుకున్నారు. ఆలయ అర్చకులు ఎస్‌పి దంపతులకు తీర్థ ప్రసాదాలు అందించారు. అనంతరం ఎస్‌పి కలెక్టర్ నిషాంత్‌కుమార్‌ను కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.

వెంకటేశ్వర స్వామిని దర్శించుకుంటున్న ఎస్‌పి దంపతులు

రోడ్డు భద్రతా నియమాలు పాటించాలి : కలెక్టర్

పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న కలెక్టర్ నిశాంత్ కుమార్

ప్రజాశక్తి-మదనపల్లె

ప్రజలు రహదారుల భద్రత నియమాలు పాటించాలని కలెక్టర్ నిశాంత్ కుమార్ అన్నారు. గురువారం రవాణా శాఖ ఆధ్వర్యంలో రూపొందించిన 37వ జాతీయ రహదారి భద్రత మాసోత్సవాల పోస్టర్లను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ నెల ఒకటి నుంచి 31వ తేదీ వరకు ఈ కార్యక్రమం జరుగుతుందని పేర్కొన్నారు. కార్యక్రమం ముఖ్య ఉద్దేశం రహదారులపై ప్రమాదాలను నివారించడమేనని తెలిపారు. ప్రమాదాల నివారణకు ప్రతి ఒక్కరూ సహకరించాలని కోరారు. మద్యం తాగి వాహనం నడపడం, రాష డ్రైవింగ్ చేయరాదన్నారు. వాహనదారులు హెల్మెట్, సీటు బెల్టు తప్పనిసరిగా ధరించాలని పేర్కొన్నారు. కార్యక్రమంలో జిల్లా రవాణా శాఖ అధికారి ప్రసాద్, ఆ శాఖ సిబ్బంది పాల్గొన్నారు.

రక్తదానం ప్రాణదానంతో సమానం

ప్రజాశక్తి-మదనపల్లె

వెల్ విషర్స్, ఫ్రెండ్స్ టు సపోర్ట్ సంస్థల సంయుక్త ఆధ్వర్యంలో గిరీష్ ఆధ్వర్యంలో మదనపల్లె ప్రభుత్వ బ్లడ్ బ్యాంక్‌లో రక్తదాన శిబిరం నిర్వహించారు. ఈ శిబిరంలో మొత్తం 65 మంది రక్తదానం చేసి మానవతా సేవకు అద్భుతమైన సేవకు నిదర్శనంగా నిలిచారు. సభ్యులు తమ మిత్రులను స్వయంగా ప్రోత్సహించడంతో యువత పెద్ద సంఖ్యలో ముందుకొచ్చారు. విజయ్ భాస్కర్, హేమంత్, భాను ప్రకాష్, రామకృష్ణ, హరిబాబు, అస్రర్ తమ మిత్రులను రక్తదానానికి ప్రేరేపించడం అభినందనీయమన్నారు. శంకర్ ప్రసాద్, శాంతన్‌కుమార్ సహకారంతో రక్తదాతలకు తిరుపతి లడ్డూను అందించారు. పభుత్వ బ్లడ్ బ్యాంకు సిబ్బంది అందించిన సహకారం మరువలేనిదిగా నిర్వాహకులు పేర్కొన్నారు. భవిష్యత్తులోనూ ఇదే విధమైన సహకారం అందించాలని నిర్వాహకులు ఆకాంక్షించారు. కార్యక్రమంలో వంశీ, రెడ్డి శేషు, భాను, లక్ష్మీపతి, అరుణ్ పెద్ద సంఖ్యలోవాలంటీర్లుగా పాల్గొన్నారు.

రక్తదానం చేస్తున్న దాతలు

పెరుగుతున్న చలితీవ్రత

- చలిమంటను ఆశ్రయిస్తున్న ప్రజలు
- జాగ్రత్తలు పాటించాలంటున్న వైద్యులు

ప్రజాశక్తి-గాలివీడు

చలి తీవ్రత పెరిగిపోతోంది. మండలంలో కనిష్ట ఉష్ణోగ్రతలు నమోదవుతుండటంతో ఉదయం పొగ మంచుతో జనాలు ఉక్కిరి బిక్కిరి అవుతున్నారు. సాయంత్రం 5 దాటిం దంటే చాలు చలి తీవ్రతతో ఇండ్ల నుంచి జనాలు బయటకు రాని పరిస్థి తులు నెలకొంటున్నాయి.ముఖ్యంగా చిన్నారులు, వృద్ధులు, అస్తమా వ్యాధిగ్రస్తులు శ్వాసకోశ సంబంధమైనిబ్బందులకు గురవుతున్నారు. అత్యవసర పరిస్థితుల్లో బయటకు వెళ్ళాల్సి వస్తే మంకీ క్యాపులు, స్వెట్టర్లు ధరిస్తున్నారు. రాత్రి పూట చలిమంటలతో ఉపశమనం పొందుతున్నారు. చలితీవ్రతతో జాగ్రత్త చర్యలు పాటించాలని వైద్యులు సూచిస్తున్నారు. ఒకే మందపాటి దుస్తువుల కంటే, పలు చని వెచ్చని దుస్తులను పొరలుగా ధరించడం మంచిది. అల్లం టీ, పసుపు కలిపిన పాలు, సూప్‌లు వంటి వేడి పదార్థాలు తీసుకోవాలి. శరీరాన్ని హైడ్రేటెడ్‌గా ఉంచడానికి తగినంత నీరు తాగాలన్నారు. చలికి చర్మం పొడిబారకుండా మాయిశ్చరైజర్లు లేదా కొబ్బరి నూనె వాడాలన్నారు. ఇంట్లోనే తేలికపాటి యోగా లేదా చిన్నపాటి వ్యాయామాలు చేయడం ద్వారా రక్త ప్రసరణ మెరుగు పడుతుంది. నీటి కాలుష్యం, గాలి కాలుష్యం వల్ల వ్యాధులు రాకుండా పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలన్నారు. చిన్న పిల్లలు, వృద్ధులు, శ్వాసకోశ సమస్యలు ఉన్నవారు అవసరమైతే తప్ప బయటకు రావొద్దని సూచించారు. జలుబు, దగ్గు, జ్వరం వంటి లక్షణాలు కనిపిస్తే నిర్లక్ష్యం చేయకుండా వెంటనే వైద్యుడిని సంప్రదించాన్నారు. చలిమంట విషయంలో జాగ్రత్తలు పాటించాలని తెలిపారు. చలిమంటలకు మరీ దగ్గరగా వెళ్లడం మంచిది కాదు, ఇది రక్త ప్రసరణపై ప్రభావం చూపుతుందన్నారు. వీలైనంత దూరంగా నిలబడి స్వల్ప వేడిని గ్రహించాలని సూచించారు.

గ్రామంలో అలుముకున్న దట్టమైన పొగమంచు

చలిమంటతో సేదతీరుతున్న ప్రజలు

వినీతను అభినందిస్తున్న ధాత్రి సంస్థ సభ్యులు

ధాత్రి ఫౌండేషన్ ప్రాజెక్ట్ డైరెక్టర్‌గా వినీత

ప్రజాశక్తి-మదనపల్లె అర్బన్

ధాత్రి ఫౌండేషన్‌లో రెండేళ్లుగా అసిస్టెంట్ ప్రాజెక్ట్ డైరెక్టర్‌గా ఉన్న కుమారి వినీతను గురువారం ధాత్రి ప్రాజెక్ట్ డైరెక్టరుగా డాక్టర్ స్వాతి చక్రపాణి చేతుల మీదుగా ఉద్యోగోన్నతి అందుకున్నారు. ఈ ఉద్యోగోన్నతి నా బాధ్యతను మరింత పెంచిందని, అహర్నిశలు ధాత్రి సంస్థ సేవా కార్యక్రమాలను మరింత విస్తృతం చేయడానికి అహర్నిశలు శ్రమిస్తానని ఆమె స్పష్టం చేశారు. అనంతరం డాక్టర్ స్వాతి చక్రపాణి మాట్లాడుతూ వృత్తి ఏదైనా నిజాయితీ, నిబద్ధతతో పనిచేస్తే పదోన్నతులు వాటంతటవే లభిస్తాయని పేర్కొన్నారు. వినీత తనకు అప్పగించిన బాధ్యతలను సమర్థవంతంగా నిర్వర్తించిందని ప్రశంసించారు. నిబద్ధతతో పనిచేస్తే పదవులు వాటంతట అవే వస్తాయన్నారు. కార్యక్రమంలో ధాత్రి సిబ్బంది అఖిల, జాను, ఇన్‌ఛార్జి చక్రపాణి పాల్గొన్నారు.

మాజీ మంత్రి పెద్దిరెడ్డిని కలిసిన నిస్సార్

ప్రజాశక్తి-మదనపల్లె అర్బన్

నూతన సంవత్సరం 2026ను పురస్కరించుకొని గురువారం మదనపల్లె వైసిపి సమన్వయకర్త నిస్సార్ అహమ్మద్ సదుం మండలం, ఎర్రాతివారిపల్లిలో మాజీ మంత్రి పెద్దిరెడ్డి, రామచంద్రారెడ్డి, రాజంపేట పార్లమెంట్ సభ్యులు పెద్దిరెడ్డి వెంకట మిథున్‌రెడ్డి, తంబళ్లపల్లె ఎమ్మెల్యే పెద్దిరెడ్డి ద్వారకనాథ్‌రెడ్డిలకు నూతన కలిసి సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఆలయంలో నిర్వహించిన పూజా కార్యక్రమంలో పెద్దిరెడ్డితో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా నిస్సార్ అహమ్మద్ మాట్లాడుతూ ఎర్రతివారిపల్లెలో నూతన సంవత్సరం వేళ ఆధ్యాత్మిక శోభ సంతరించుకుందని పేర్కొన్నారు. మాజీ మంత్రి పెద్దిరెడ్డి, ఎంపీ మిథున్‌రెడ్డిలో కలవడానికి ప్రజలు అధిక సంఖ్యలో తరలివచ్చారని, పెద్దిరెడ్డి కుటుంబంపై ఉన్న ప్రయాదరణకు ఇదే నిదర్శనమన్నారు. కార్యక్రమంలో మిలటరీ మల్లికార్జునరెడ్డి, పెద్ద సంఖ్యలో వైసిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

యువత క్రీడల్లోనూ రాణించాలి : 'యల్లటూరు'

ప్రజాశక్తి-రాజంపేట

యువత క్రీడారంగంలోనూ రాణించి దేశానికి, మన ప్రాంతానికి వన్నె తీసుకురావాలని జనసేన పార్టీ పార్లమెంట్ ఇన్‌ఛార్జి యల్లటూరు శ్రీనివాసరాజు తెలిపారు. నూతన సంవత్సరం పురస్కరించుకుని మండల పరిధిలోని వెంకటంపల్లి గ్రామంలో వేగి శరత్‌బాబునాయుడు, శివహరినాయుడు ఆధ్వర్యంలో నిర్వహించిన వికెపి క్రికెట్ టోర్నమెంటును ఆయన గురువారం ప్రారంభించారు. గ్రామ ప్రజలు, యువకులు, జనసేన శ్రేణులు ఆయనకు ఘన స్వాగతం పలికి, బాణాసంచా పేల్చి పుష్పగుచ్ఛం అందించి సన్మానించారు. ముందుగా క్రీడాకారులను పరిచయం చేసుకొని వారికి అభినం దనలు తెలిపారు. క్రీడలు మానసిక, శారీరక ఆరోగ్యాన్ని పెంపొందిస్తాయని పేర్కొన్నారు. ప్రాంతాల మధ్య సత్సంబంధాలను నెలకొల్పుతాయని తెలిపారు. యువత క్రీడల పట్ల ఆసక్తి చూపాలని పేర్కొన్నారు. కార్యక్రమంలో గ్రామ ప్రజలు, జనసేన నాయకులు, కూటమి శ్రేణులు పాల్గొన్నారు.

శ్రీనివాసరాజును సన్మానిస్తున్న గ్రామస్తులు

బాలుడి తల్లిదండ్రులకు ఆర్థిక సాయం అందిస్తున్న చిట్వేలి హెల్ప్‌లైన్ సొసైటీ సభ్యులు

బాధితుడికి ఆర్థిక సాయం

ప్రజాశక్తి- చిట్వేలి

మండల పరిధిలోని మైలపల్లి పంచాయతీ ఎం.రాచపల్లికు చెందిన గడ్డం తిరు పాల్‌రాజు, సరస్వతి కుమారుడు దినేష్ పుట్టుకతోనే తలిసేమియా వ్యాధితో బాధ పడుతున్నాడు. 13 ఏళ్ల వయసు వచ్చిన తర్వాత వైద్యం చేయవచ్చని వైద్యులు సూచిం చడంతో ఇన్ని రోజులు వేచి చూసినట్లు బాలుడి తలిదండ్రులు తెలిపారు. రెక్కాడితే కానీ డొక్కాడని నిరుపేదలమైన తాము రూ.40లక్షలు పెట్టి వైద్యం చేయించలేమని ఆవేదన వ్యక్తం చేశారు. దాతలు ముందుకు వచ్చిన తమ బిడ్డను బ్రతికించాలని ముకులిత హస్తాలతో వేడుకుంటున్నారు. దినేష్ ఆరోగ్య పరిస్థితిని తెలుసుకున్న చిట్వేలి హెల్ప్ లైన్ సొసైటీ వారు గురువారం కొంతమేర ఆర్థిక సాయం అందించారు. ఇంత పెద్ద సమస్య పరిష్కారం కావాలంటే బలుడి వైద్యం కోసం దాతలతో పాటు రాజకీయ నాయకుల అండ, ప్రభుత్వం వైపు నుంచి సహకారం అందించాలని వారు కోరారు. ముందుగా ఆర్థిక సాయం అందజేసిన సిహెచ్ఎస్ సభ్యులు శివారెడ్డి, గాడి ఇంతియాజ్, పెంచలయ్య, వరుణ్ సిహెచ్ఎస్‌కు కృతజ్ఞతలు తెలిపారు.

మల్లయ్యకొండపై భక్తులు

సందర్శకులతో కిటకిటలాడిన మల్లయ్యకొండ

ప్రజాశక్తి-తంబళ్లపల్లి

తంబళ్లపల్లె మల్లయ్య కొండ గురువారం సందర్శకులతో కిటకిటలాడింది. అర్చకులు ఈశ్వరప్ప, మల్లికార్జున స్వామివారిని విశేషంగా అలంకరించి భక్తుల పేరిట పూజలు చేసి తీర్థ ప్రసాదాలు పంపిణీ చేశారు. భక్తులు కొండ మధ్యలో వెలసిన ఏనుగు మల్లమ్మ, కొండపై గౌరమ్మను దర్శించుకున్నారు. భక్తులకు అసౌకర్యం కలుగకుండా ఆలయ సిబ్బంది క్యూ లైన్లు ఏర్పాటు చేశారు.ఆలయానికి దిగువన ఉన్న వెలుగు మల్లమ్మ కు అమ్మవారికి పూజారి శేఖర్ విజయనిర్మల ప్రత్యేక అలంకరణతో వెలుగు మల్లమ్మ అమ్మవారిని అలంకరించారు.

వైఎస్ఆర్‌టియు పట్టణ నూతన కమిటీ ఎన్నిక

- అధ్యక్షులుగా తమ్మిశెట్టి మల్లికార్జున

ప్రజాశక్తి-బి.కొత్తకోట



మల్లికార్జున బావాజాన్ జయచంద్ర

తంబళ్లపల్లి ఎమ్మెల్యే పెద్దిరెడ్డి ద్వారక నాథ్‌రెడ్డి ఆదేశాల మేరకు వైఎస్ ఆర్‌టియు జిల్లా అధ్యక్షులు కె.వేణుగోపాల్ సూచనల మేరకు గురు వారం బి.కొత్తకోట పట్టణ వైఎస్ఆర్‌టియు నూతన కమిటీని ప్రకటించారు. అధ్యక్షులుగా తమ్మిశెట్టి మల్లికార్జున,ఉపాధ్యక్షులుగా బావాజన్, ప్రధాన కార్యదర్శిగా కాలవపల్లి జయచంద్ర,కార్యదర్శిగా తిరుమల కరుణాకర్ రెడ్డి,సెక్రటరీలుగా మోహన,సురేంద్రలను ఎంపిక చేశారు.ఈ కార్యక్రమానికి మాజీ ఎంపిపి పాగొండ ఖలీల్ అహ్మద్,పట్టణ అధ్యక్షులు సి.ఆర్.చిన్నికృష్ణ, గుమ్మడికా యల చాంద్ భాషలు హాజరయ్యారు.ఈ సందర్భంగా పాగొండ ఖలీల్‌అహ్మద్ మాట్లాడుతూ పార్టీ సంస్థాగత నిర్మాణంలో భాగంగా వివిధ విభాగ కమిటీలను నియమించడం జరుగుతోందన్నారు.పార్టీ కోసం కష్టపడిన వారిని గుర్తించి కమిటీలలో చోటు కల్పించడం జరుగుతుందన్నారు.

ఎస్‌సి నియోజకవర్గం లేని జిల్లా మాకొద్దు

ప్రజాశక్తి-రాయచోటి

ఎస్‌సి నియోజకవర్గం లేని అన్నమయ్య జిల్లా మాకొద్దని, దళితులపై చిన్నచూపు చూడటం తగదని మాదిగ దళ పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షుడు పెద్దపల్లి శేఖర్ పేర్కొన్నారు. రాష్ట్రంలోని ప్రతి ఒక్క జిల్లాకు ఒకటి లేదా రెండు మూడు ఎస్‌సి నియోజకవర్గాలు ఉన్నాయన్నారు. కానీ కొత్తగా ఏర్పాటైన అన్నమయ్య జిల్లాలో ఎస్‌సి నియోజకవర్గం లేకపోవడం దారుణమన్నారు. దళితులకు రావాల్సిన వాటా కసం ఎవరు ప్రశ్నిస్తారని పేర్కొన్నారు. ఎస్‌సి నియోజకవర్గం లేకుండా ఏర్పడిన అన్నమయ్య జిల్లాను రద్దు చేయాలన్నారు. కూటమి ప్రభుత్వం పునరాలోచన చేసి మునుపటి లాగే యథాతదంగా అన్నమయ్య జిల్లాను కొనసాగించాలని డిమాండ్ చేశారు.

వైసిపి నుంచి టిడిపిలో చేరిక

ప్రజాశక్తి - వేముల

మండలంలోని బెస్తవారిపల్లి గ్రామ పంచాయతీ వైసిపికి చెందిన పలువురు అదే గ్రామానికి చెందిన టిడిపి సీనియర్ నాయకుడు రంగారెడ్డి ఆధ్వర్యంలో తెలుగుదేశం పార్టీలో చేరారు. పులివెందుల తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో గురువారం బెస్తవారిపల్లి వైసిపి కార్యకర్తలు వల్లెపు శ్రీనివాసులు, వల్లెపు వెంకటరమణ, పందిపోటు వెంకటేష్, గోగుల ప్రసాద్, గోగుల పద్మావతి, రాగిరి గీత, రాగిరి నాగేంద్ర, వల్లూరు వీరాంజి, వల్లూరు మహేశ్వరి చేరారు. వీరికి టిడిపి రాష్ట్ర ఉపాధ్యక్షుడు పేర్ల పార్థసారథిరెడ్డి, పులివెందుల జడ్పిటిసి మారెడ్డి లత, వేంపల్లి మండల పరిశీలికుడు అజ్జుగుట్ట రఘునాథరెడ్డి టిడిపి కం డువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. అనంతరం పేర్ల పార్థసారథిరెడ్డి మాట్లాడుతూ నూతన సంవత్సరం మొదటిరోజే పార్టీలోకి చేరికలు రావడం శుభ పరిణామమన్నారు. రాబోయే కాలంలో తెలుగుదేశం పార్టీలోకి పెద్ద ఎత్తున చేరికలు ఉంటాయన్నారు. స్థానిక ఎన్నికలే లక్ష్యంగా పనిచేస్తామన్నారు. పులి వెందుల అభివృద్ధి తెలుగుదేశం ప్రభుత్వం మొదటి నినాదమని పేర్కొన్నారు. పార్టీలో చేరిన వారు మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ సంవత్సరకాలంలో చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ పథకాలను చూసి పార్టీలో చేరామన్నారు.

MATTER TO BE PUBLISHED IN THE COURT OF THE IIIrd ADDL DISTRICT JUDGE, TIRUPATI
I.A.NO.708/2023
CMA.NO. /2023

Between
Meda Niramala Devi @ S.R.Sushma Reddy and Another ....Petitioners/Appellants
And
P.Indira @ Vijaya Lakshmi and another ...Respondents

Notice to Respondent.No.2:
Palagiri Vijayavani @ Vijaya Lakshmi,w/o P.Sridhar Kumar,D.no.4-74/A, Indira Nagar, Piler Post and Mandal, Annamaiah District. ...[Respondent No.2]

Sir/Madam,
The peitioner filed above I.A.No.708/2023,CMA.No. /2023 against you and another in I.A.NO. 708 /2023, CMA.NO. /2023 and case stand posted to 8/01/2026 for your appearance before the Honourble IIIrd Additional District Judge, Tirupati,, you shall appear on 08/01/2026 at 10.30 AM either in person or by advocate/council if you fail to appear the case will be decided in your absence.

V. KRISHNA REDDY,
ADVOCATE ,
TIRUPATHI.

స్టీల్ బేసిన్లు అందజేత

ప్రజాశక్తి- ముద్దనూరు

:2026 నూతన సంవత్సరం సందర్భంగా గురువారం మండల నాయకులు డాక్టర్ కటికరెడ్డి మధుసూదనరెడ్డి ఆధ్వర్యంలో ఆయన కుమారుడు కటికరెడ్డి గుణవంతరెడ్డి ముద్దనూరులోని 3,200 కుటుం బాలకు స్టీల్ బేసిన్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలకు తమ వంతు సహాయ సహకారాలు అంది స్తామన్నారు. ప్రతి ఏటా ఇంటింటికీ బహుమతులు అందజేస్తున్నట్లు చెప్పారు.

ఉత్సాహంగా నూతన సంవత్సర వేడుకలు

కలికిరి : భారీ కేక్‌ని కట్ చేస్తున్న ఎమ్మెల్యే నల్లారి కిషోర్‌కుమార్ రెడ్డి

ప్రజాశక్తి-కలికిరి

మండలంలోని నగిరిపల్లిలో నూతన సంవత్సరం సందర్భంగా ఎమ్మెల్యే నల్లారి కిషోర్‌కుమార్‌రెడ్డి కార్యాలయం నాయకులు, కార్యకర్తలతో సందడిగా మారింది. నియోజకవర్గం లోని కలికిరి, పీలేరు, కేవిపల్లి, కలకడ, గుర్రంకొండ, వాల్మీకిపురం మండలాల్లో నుండి కూటమి నాయకులు, కార్యకర్తలు, అనుబంధ సంఘాలు, మహిళా సంఘాలు, నల్లారి అభిమానులు, అధికారులు, అనదికారులతో వేలమంది నగిరిపల్లి కి చేరుకుని పూల బొకేలు, శాలువలతో ఎమ్మెల్యే కిషోర్‌కుమార్‌రెడ్డికి ఆత్మీయ నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. పుంగనూరు, తంబళ్లపల్లి, రాయచోటి, మదనపల్లి నియోజకవర్గ తదితర ప్రాంతాల ప్రజలు, కూటమి పార్టీ నాయకులు, అభిమానులు నగిరిపల్లికి చేరుకుని ఎమ్మెల్యేకు పూల బొకేలు, శాలువాలు, వందల కిలోల కేకులు, గజపూల మాలలో సన్మానించారు. కార్యక్రమంలో మండల టిడిపి అధ్యక్షుడు కేవిస్ షాబుద్దీన్ సహకార బ్యాంక్ చైర్మన్ చంద్రారెడ్డి, మాజీ సర్పంచ్ లక్ష్మీకర్ రెడ్డి మార్కెట్ యార్డ్ చైర్మన్ మాలతి, డైరెక్టర్లు శ్రీనివాస్‌వర్మ, నాయకులు యోగేష్ రెడ్డి, నిజాముద్దీన్, రెడ్డెప్ప రెడ్డి, ఎర్రం రెడ్డి, దినకర్ గౌడ్, చల్లయ్య, చిన్నరెడ్డి, వెంకటరమణారెడ్డి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

వైసిపి ఆధ్వర్యంలో.. రాజంపేట ఎంపీ మిథున్‌రెడ్డి, మాజీ ఎమ్మెల్యే చింత రామచంద్రారెడ్డిని కదిరికి చెందిన వైసిపి నాయకులు, కార్యకర్తలు శుభాకాంక్షలు తెలిపారు. వాయల్పాడుకి వెళ్లి మాజీ ఎమ్మెల్యే చింతల రామచంద్ర రెడ్డి కి బొకేలు శాలువా కప్పి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. అనం తరం సదుంకు వెళ్లి అక్కడ గెస్ట్ హౌస్‌లో ఎంపీ మిథున్ రెడ్డిని కలుసుకొని ఆయనకు బొకేలు, శాలువాలు కప్పి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. ఎంపీ, మాజీ ఎమ్మెల్యేను కలిసిన వారిలో ముస్లిం మైనార్టీ కమిషన్ మాజీ చైర్మన్ డాక్టర్ ఇక్బాల్ అహ్మద్, నల్లారి తిమ్మారెడ్డి, కె ద్వారకానాథ్‌రెడ్డి, యువ నాయకుడు వేంపల్లి బాలాజీ, ఫయాజ్, మండల అధ్యక్షుడు చింతల రమేష్ రెడ్డి, శామ్యూల్, సర్పంచ్ గంగయ్య, ఓబయ్య, గోపి కార్యకర్తలు పాల్గొన్నారు. **పీలేరు:** పీలేరు మండలం, దొడ్డిపల్లి గ్రామం టిడిపి ఇన్‌ఛార్జి నారే సతీష్ కుమార్‌రెడ్డి ఆధ్వర్యంలో కూటమి శ్రేణులు, మహిళలు, నల్లారి అభిమానులు, అనుబంధ సంఘాలు పీలేరు పట్టణం కోటపల్లి క్రాస్ నుంచి నగిరిపల్లి వరకు వేల మందితో వాహనాల్లో ర్యాలీగా తరలి

బి.కొత్తకోట :ఎమ్మెల్యే ద్వారకనాథ్‌రెడ్డితో వైసిపి నాయకులు

వెళ్లారు. కార్యక్రమంలో పలువురు కూటమి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు. **కలకడ:** నూతన సంవత్సర వేడుకలను వాడవాడలా ఘనంగా నిర్వహించారు.మండలంలోని అన్ని గ్రామ పంచాయతీలలో 2026 సంవత్సరం వేడుకలను చిన్న పెద్ద తేడా లేకుండా వైభవంగా నిర్వహించుకున్నారు.ప్రతి గ్రామంలోనూ యువత నూతన సంవత్సర వేడుకలలో భాగంగా కేకులు కట్ చేసి ఒకరికొకరు శుభాకాంక్షలు తెలుపుకున్నారు. మండల టిడిపి నాయకులు కలికిరి మండలం నగిరిపల్లికి వెళ్లి ఎమ్మెల్యే నల్లారి కిషోర్‌కుమార్‌రెడ్డికి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. **మదనపల్లె అర్బన్ :** నూతన సంవత్సరాన్ని పురస్కరించుకుని గురువారం స్థానిక ఎమ్మెల్యే షాజహాన్ బాషా, జిల్లా విద్యాశాఖ అధికారి సుబ్రహ్మణ్యం ను అప్పుస్మా జిల్లా అధ్యక్షులు రఘునాథరెడ్డి, సెక్రెటరీ శ్రీనివాసులు, రాటకొండ ప్రసాద్, రామకృష్ణారెడ్డి, మోడెం శ్రీనివాసరావు, కృష్ణప్ప, శ్రీరాములు, చక్రపాణి, బాబు, పుంగనూరు పాఠశాలల కరస్పాండెంట్స్ రాజమోహన్ రెడ్డి, మహిపాల్ రెడ్డి, భాస్కర్‌రెడ్డి మర్యాద పూర్వకంగా కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. పుష్పగుచ్చం అందజేసి శాలువాలతో ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నూతన ఏడాది - 2026లో మదనపల్లి జిల్లా కేంద్రంగా పాలన ప్రారంభం కావడం శుభపరిణామమన్నారు.. **బి.కొత్తకోట :** నూతన సంవత్సరం పురస్కరించుకొని తంబళ్లపల్లి ఎమ్మెల్యే పెద్దిరెడ్డి ద్వారకనాథ్ రెడ్డికి బి.కొత్తకోట వైసిపి నాయకులు,మాజీ ఎంపిపి పాగొండ ఖలీల్ అహ్మద్, వైసిపి మండల అధ్యక్షులు ప్రదీప్ రెడ్డి,పట్టణ అధ్యక్షులు చిన్నికృష్ణ,జిల్లా మైనారిటీ సెక్రటరీ నాసిర్,రాయల్ సలీం,పాగొండ రఫీ,సద్దాం,సాయి శుభాకాంక్షలు తెలిపారు.**మదనపల్లె అర్బన్ :** నూతన సంవత్సరం పట్టణంలో జరిగిన వేడుకలలో ఎపిఎస్ఆర్‌టిసి 1, 2 డిపోల ఎంప్లాయిస్ యూనియన్ గౌరవాధ్యక్షులు నాగూర్ వలి పాల్గొన్నారు. ఎంప్లాయిస్ యూనియన్ నాయకులు నాగూర్ వలిని ఆయన నివాసంలో ఘనంగా సన్మానించారు. నిమ్మనపల్లి సర్కిల్‌లో జనసేన నాయకులు అడపా సురేంద్ర, తోట కల్యాణ్ ఆధ్వర్యంలో జరిగిన న్యూ ఇయర్ సెలబ్రేషన్స్ కి నాగూర్ వలి హాజరు కాగా శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో మదనపల్లి-1 డిపో కార్యదర్శి కే.ఈశ్వరప్ప, రెండవ డిపో కార్యదర్శి పూల శ్రీనివాసులు, వర్కింగ్ ప్రెసిడెంట్ రాజన్న, ఎంసీ శేఖర్, జాయింట్ సెక్రటరీలు బి.మధు, హరిబాబు, ఎంప్లాయిస్ యూనియన్ సభ్యులు ఉత్తన్న, వైవి వెంకట నర్సు, గంగులప్ప, చరణ్ సింగ్, ప్రెసిడెంట్ నరసింహులు, గ్యారేజీ సెక్రటరీ జాఫర్ వలి, ఎం.సురేష్ పాల్గొన్నారు.

రాజంపేట: జగన్‌మోహన్‌రాజును సన్మానిస్తున్న టిడిపి నాయకులు

సమష్టి కృషితో అభివృద్ధి :'చమర్తి'

రాజంపేట : సమష్టి కృషితో నియోజకవర్గాన్ని అభివృద్ధి చేసుకుందామని రాజంపేట టిడిపి నియోజకవర్గ ఇన్‌ఛార్జి చమర్తి జగన్‌మోహన్‌రాజు పేర్కొన్నారు. నూతన సంవత్సరాన్ని పురస్కరించుకుని నియోజకవర్గ వ్యాప్తంగా వివిధ శాఖల ప్రభుత్వ అధికారులు, టిడిపి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద ఎత్తున మర్యాదపూర్వకంగా కలిసి గజ మాలలు,శాలవాలు, పూల బొకేలతో ఘనంగా సన్మానం చేసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా చమర్తి మాట్లాడుతూ నియోజకవర్గ అభి వృద్ధికి తన వంతు కృషి చేస్తానని చెప్పారు. కార్యక్రమంలో టిడిపి అధికారులు పాల్గొన్నారు.

మదనపల్లి :డిఇఒను సన్మానిస్తున్న అపుస్మా నాయకులు

దారులు ఇలా.. రాకపోకలు సాగించేదెలా..!

ప్రజాశక్తి - ఖాజీపేట

మండలంలోని ములపాక గ్రామం నుంచి చెముళ్లపల్లెకు వెళ్లే దారి అధ్వానంగా మారింది. ఈ మార్గంలో ప్రజలు రాకపోకలు సాగించాలంటే తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. దాదాపు రెండు కిలోమీటర్ల మేర చాలా అధ్వానంగా ఉందని పరిసర గ్రామాల ప్రజలు వాపోతున్నారు. నూతనంగా రోడ్డు ఏర్పాటు కోసం ఉన్న రోడ్డును తవ్వారని, రాకపోకలు సాగించాలంటే కష్టతరంగా ఉందని వాపోతున్నారు. రహదారి నిర్మాణ పనులు త్వరగా చేపట్టి రాకపోకలకు ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకోవా లని ఆయా గ్రామాల ప్రజలు కోరుతున్నారు. పొలాల వద్దకు వెళ్లలేని పరిస్థితి ఉందని రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. కనీసం స్కూట ర్లు కూడా ప్రయాణించలేని పరిస్థితి ఉందని స్థానికులు ఆవేదన చెందుతున్నారు.

అధ్వానంగా ఉన్న ములపాక-చెముళ్లపల్లె దారి

ఈక్విటీస్ సంస్థ మేనేజర్‌ను సన్మానిస్తున్న సంస్థ ప్రతినిధులు

టివి, వాటర్ డిస్పెన్సర్ వితరణ

ప్రజాశక్తి-మదనపల్లి

చైతన్య స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో నడుతున్న ఆనంద వృద్ధాశ్రమం, వసతి గృహానికి ఈక్విటీస్ ఫైనాన్స్ బ్యాంక్ వారు సంస్థకు ఉపయోగకరమైన వెయ్యి లీటర్ల వాటర్ డ్రమ్, టివి, వాటర్ డిస్పెన్సర్ వితరణగా అందించారు. ఈ సందర్భంగా ఈక్విటీస్ సంస్థ మేనేజర్ సురేష్‌ను స్వచ్ఛంద సంస్థ ఎండి కృష్ణచరణ్ ఘనంగా సత్కరించి మెమోంటో అందించారు. కార్యక్రమంలో సంస్థ ఫౌండర్ ఎం.పి.ఆనంద్, ముత్తు, ఉపాధ్యాయుల బృందం సంస్థ వృద్ధులు, చిన్నారులు పాల్గొన్నారు.

నేడు కొత్త పాస్ పుస్తకాలు పంపిణీ

ప్రజాశక్తి-బి.కొత్తకోట : రైతులకు రీసర్వే పట్టాదారు పాస్‌పుస్తకాలను శుక్రవారం ఉదయం 9 గంటల నుండి గొల్లపల్లె సచివాలయం వద్ద పట్టాదారులకు అందజేయడం జరుగుతుందని తహశీల్దార్ బావాజాన్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. గొల్లపల్లె గ్రామ రైతులందరూ వారి పాత పాసుపుస్తకాలు (గత ప్రభుత్వంలో ఇచ్చినవి),ఆధార్ కార్డు తీసుకొని సచివాలయం వద్దకు రావాలన్నారు. అందుబాటులో లేని రైతులు వారి కుటుంబ సభ్యులను హాజరయ్యేట్టు చూడాలన్నారు. కార్యక్రమానికి వ్యవసాయ సిబ్బంది,రెవెన్యూ సిబ్బంది హాజరుకావాలని ఆయన పేర్కొన్నారు.

రైతుల అభివృద్ధికి ప్రభుత్వం కృషి

ప్రజాశక్తి - చాపాడు (మైదుకూరు) : రైతుల అభివృద్ధికి కూటమి ప్రభుత్వం కృషి చేస్తోందని మైదు కూరు మార్కెట్ యార్డ్ చైర్మన్ ఎపి రవీంద్ర తెలిపారు. నూతన సంవత్సరం సందర్భంగా గురువారం మార్కెట్ యార్డ్‌లో సంబరాలు నిర్వహించారు. రైతులు మార్కెట్ యార్డ్ చైర్మన్‌ను పూలమాల, శాలువాతో సత్కరించారు. కేక్ కట్ చేసి రైతులకు, శ్రేయోభిలాషులకు, సిబ్బందికి శుభాకాంక్షలు తెలిపారు. నూతన ఏడాదిలో రైతులకు మంచి జరగాలని రవీంద్ర ఆకాంక్షించారు. పంటలకు గిట్టుబాటు ధర కల్పిస్తుందన్నారు. వరి ధాన్యాన్ని గిట్టుబాటు ధరకు కొనుగోలు చేస్తుం దన్నారు. కార్యక్రమంలో మార్కెట్ యార్డ్ కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

ఎంపిపిని పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే దంపతులు

ప్రజాశక్తి - చాపాడు : తీవ్ర జ్వరంతో బాధపడుతున్న చాపాడు ఎంపిపి తెలిదేల లక్షుమయ్య యాదవ్‌ను గురువారం మైదుకూరు మాజీ ఎమ్మెల్యే ఎస్.రఘురామిరెడ్డి, ప్రభావతమ్మ దంపతులు పరామర్శించారు. పది రోజులుగా బెంగళూరులో చికిత్స పొందుతున్నారు. ప్రస్తుతం ఆయన తన నివాసంలో ఉన్న విషయం తెలుసుకున్న రఘురామిరెడ్డి ఆయనను పరామర్శించి ఆరోగ్య క్షేమాలను అడిగి తెలుసుకున్నారు. త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే కుమారుడు అశోక్‌కుమార్ రెడ్డి పాల్గొన్నారు.

పేదలను ఆదుకోవాలి

ప్రజాశక్తి - ప్రొద్దుటూరు : సమాజంలోని పేదలను, వారి అవ సరాలను గుర్తించి ఆదుకోవాలని దాతలు కోరారు. ప్రాణదాత సేవా సమితి ఆధ్వర్యంలో గురువారం యాచకులు, సాధువులు, వృద్ధులకు దుస్తులు దానం చేశారు. బాసిరెడ్డి దుర్గాప్రసాద్ రెడ్డి పుట్టినరోజు సందర్భంగా తల్లిదండ్రులు బాసిరెడ్డి రామ్మోహన్ రెడ్డి, బాసిరెడ్డి లక్ష్మీదేవి కుటుంబసభ్యులతో కలిపి దుస్తులు దానం చేశారు. ఈ సందర్భంగా దాతలు మాట్లాడుతూ సమాజం నుంచి పేద రికం పోవాలంటే సమాజంలోని సంపన్నులు తమకున్న దాంట్లోనే కొంత మొత్తం పేదలకు వినియోగించాలన్నారు. కార్యక్రమంలో బాసిరెడ్డి కుటుంబ సభ్యులు నారాయణరెడ్డి, రాజు, లాయర్ సుమంత్, సునీల్ పాల్గొన్నారు.

కొండెక్కిన కోడిగుడ్డు

- హోల్‌సేల్‌లో గుడ్డు ధర రూ.8
- చిల్లరగా బహిరంగ మార్కెట్‌లో రూ.10
- పౌల్ట్రీ చరిత్రలోనే ఇదే అత్యధికమంటున్న వ్యాపారులు
- ఉత్పత్తి తగ్గడం వల్లే పెరుగుతున్న రేట్లు



ప్రజాశక్తి - సింహాద్రిపురం

కోడి గుడ్డు ధరలకు రెక్కలొచ్చాయి. కొద్ది నెలల కిందట బహిరంగ మార్కెట్‌లో రూ.5 నుంచి రూ.6 వరకు పలికిన కోడి గుడ్డు ధర ప్రస్తుతం రూ.10 కు చేరింది. హోల్‌సేల్ మార్కెట్‌లోనే ఒక్కో కోడి గుడ్డు రూ.8 పైగా పలుకుతుండడం గమనార్హం. పౌల్ట్రీ రంగ చరిత్రలోనే ఇదే రికార్డు ధరని పౌల్ట్రీ రైతులు, వ్యాపారులు చెబుతున్నారు. మరోపక్క, సామాన్యులు మాత్రం గుడ్డు ధరలు విని అమ్మో అనాల్సిన పరిస్థితి నెలకొంది. గతంలో 30 కోడిగుడ్లు రూ.160-170 వరకు విక్రయించేవారు. 10 రోజులుగా 30 కోడి గుడ్లను రూ 210-220 వరకు హోల్‌సెల్ మార్కెట్‌లోనే విక్రయిస్తున్నారు. నాటు కోడి గుడ్లు అయితే ఒక్కో గుడ్డును రూ.15 వరకు విక్రయిస్తున్నారు. డిమాండ్‌కు తగిన ఉత్పత్తి లేకపోవడం వల్లే కోడి గుడ్ల ధరలు పెరిగిపోతున్నాయని పౌల్ట్రీ పరిశ్రమ ప్రతినిధులు చెబుతున్నారు. గతంలో తెలుగు రాష్ట్రాల్లో కలిపి రోజుకు సుమారు 8 కోట్ల గుడ్లు ఉత్పత్తి అయ్యేవని సమాచారం. అయితే, కోడి గుడ్ల ఉత్పత్తికి అవసరమయ్యే దాణ, మక్కలు, చేపపొట్టు వంటి వాటి ధరలు పెరిగిపోవడంతో చాలా మంది పౌల్ట్రీ రైతులు కోళ్ల ఫారాల నిర్వహణ ఆపేశారు. దీంతో గుడ్ల ఉత్పత్తి తగ్గిపోయిందని తెలుస్తుంది. ఒకప్పుడు రోజూ కనీసం 20 కోట్ల గుడ్లు కోల్డ్ స్టోరేజ్‌లో నిల్వ ఉండేవని, ఇప్పుడా పరిస్థితి లేదని పౌల్ట్రీ పరిశ్రమ ప్రతినిధులు చెబుతున్నారు. ప్రస్తుతం ఒక్కో కోడి గుడ్డు ధర హోల్‌సేల్‌లోనే రూ.8, రిటైల్‌లో రూ.10 పలుకుతోంది. పౌల్ట్రీ చరిత్రలోనే కోడిగుడ్డుకు ఇంత ధర ఎప్పుడూ లేదు. మరో రెండు నెలలు ఇదే ధర ఉంటుందని వ్యాపారులు చెబుతున్నారు. దీంతోపాటు చికెన్ ధరలు సైతం పెరుగుతుండడంతో గుడ్లు, మాంసం ప్రియుల జేబులకు చిల్లులు పడుతున్నాయి.

చిల్లరగా రూ 10 తో కొనుగోలు చేశాం..

దుకాణంలో చిల్లరగా ఒకొక్క కోడిగుడ్డును రూ 10తో కొనుగోలు చేశాం. ప్రభుత్వం చర్యలు తీసుకుని ధరలను నియంత్రించాలి. సామాన్యులకు కోడిగుడ్లు ధరలను అందుబాటులో ఉంచాలి.

- కిరణ్ కుమార్, రైతు, సింహాద్రిపురం.

మార్కెట్లో ధరలు పెరిగాయి

పై మార్కెట్లలో ధరలు పెరుగుదల కారణంగా కోడిగుడ్ల ధరలు పెంచాల్సి వచ్చింది. ఈ విషయాన్ని ప్రజలు అర్థం చేసుకోవాలి. ఉత్పత్తి తగ్గడం వల్ల ధరలు పెరుగుదల అవుతోంది.

- అక్బర్ బాషా, కోడిగుడ్ల వ్యాపారి.

ప్రభుత్వ ఆస్పత్రిలో బాలింత మృతి

ప్రజాశక్తి-మదనపల్లి అర్బన్:మదనపల్లి ప్రభుత్వ ఆస్పత్రిలో గురువారం బాలింత మృతి చెందింది. మృతురాలి కుటుంబ సభ్యుల వివరాల మేరకు..పెద్దపంజాణి మండలం, ముతుకూరుకు చెందిన భాస్కర్ భార్య గగనశ్రీ(20) నెలలు నిండటంతో కాన్పు కోసం డిసెంబర్ 24న మదనపల్లి ప్రభుత్వ ఆస్పత్రి వచ్చారు. పరీక్షించినవైద్యులు కాన్పు కష్టతరం కావడంతో 25న మగ బిడ్డకు జన్మనిచ్చింది. ఆమె తీవ్ర అస్వస్థకు గురి కావడంతో ఆస్పత్రిలోనే చికిత్స పొందుతూ మృతి చెందింది. వైద్యుల నిర్లక్ష్యం కారణంగానే బాలింత మృతి చెందినట్లు కుటుంబ సభ్యులు ఆరోపిస్తున్నారు.

బ్రాహ్మణ కార్పొరేషన్‌ను దేవాదాయ శాఖలో చేర్చాలి

ప్రజాశక్తి - వేంపల్లె బ్రాహ్మణ సంక్షేమం కోసం ఏర్పాటు చేసిన బ్రాహ్మణ సంక్షేమ కార్పొరేషన్ ప్రస్తుతం ఉన్న బిసి కార్పొరేషన్ నుంచి దేవాదాయ శాఖ పరి ధిలోకి చేర్చాలని కడప జిల్లా బ్రాహ్మణ సంఘం అధ్యక్షుడు పివిఎస్‌వి ప్రసా దరావు ఒక ప్రకటనలో కోరారు. 2014లో బ్రాహ్మణ కార్పొరేషన్ ఏర్పాటు చేసినప్పుడు దేవాదాయ శాఖ పరిధిలో ఉండేదన్నారు. 2019వరకు కార్పొరేషన్ పథకాలు ఇబ్బంది లేకుండా అందాయన్నారు. లక్ష మందికి పైగా బ్రాహ్మణలు లబ్ధి పొందారని తెలిపారు. ఆ తర్వాత ప్రభుత్వం మారినప్పుడు దేవాదాయ శాఖ నుంచి బిసి కార్పొరేషన్‌లో కలిపారన్నారు. కార్పొరేషన్ ఏర్పాటు చేసిన చంద్రబాబు నేడు మళ్లీ ముఖ్యమంత్రిగా ఉన్నందున తిరిగి దేవాదాయ శాఖ పరిధిలోకి తెచ్చే ప్రయత్నించాలని సూచించారు. బిసి కార్పొరేషన్ నుంచి బయటకు తీసుకొని రాకపోతే బ్రాహ్మణలకు ఎలాంటి మేలు జరగదని వివరించారు.. ఆర్థికంగా ఇబ్బందులు పడుతున్న బ్రాహ్మణ కుటుంబాలను దృష్టిలో ఉంచుకొని పాలక మండలి సభ్యులు కార్పొరేషన్ పని తీరును మెరుగు పరచాల్సిన బాధ్యత తీసుకోవాలన్నారు.

ఫోర్డ్ సంస్థ సేవలు అభినందనీయం

పజాశక్తి-మదనపల్లి అర్బన్

ఎమ్మెల్యేకు పూలకుండీ అందిస్తున్న లలితమ్మ

ఫోర్డ్ సంస్థ సేవలు అభినందనీయమని ఎమ్మెల్యే షాజ హాన్‌బాషా, డిఇఒ సుబ్రహ్మణ్యం పేర్కొన్నారు. గురువారం ఫోర్డ్ సంస్థ డైరెక్టర్ జల్లా లలితమ్మ ఎమ్మెల్యే షాజహా న్‌బాషా, డిఇఒ సుబ్రహ్మణ్యంను కలిసి పూల మొక్కలను అందించి శుభాకాం క్షలు తెలిపారు. ఈ సందర్భంగా డిఇఒ మాట్లాడుతూ ఫోర్డ్ సంస్థ మంచి సేవలను అందిస్తోందని అభినం దించారు. బడి బయట పిల్లలను, బాలకా ర్మికులను గుర్తించి వారిని చదువుకునేలా ప్రోత్సహించడం గొప్ప విషయమన్నారు. సంపూర్ణ అక్షరాస్యత, బాలకార్మికుల నిర్మూలన, బాల్య వివాహాలు అరికట్టడం తదితర విషయాల్లో ఫోర్డ్ సహకారం మరువలేనిదన్నారు. ఎమ్మెల్యే షాజహాన్‌బాషా మాట్లాడుతూ ఫోర్డ్ సంస్థ సేవలు స్ఫూర్తిదాయకమన్నారు. కొత్త సంవత్సరం మొదటి రోజు నుంచే అన్నమయ్య జిల్లా కేంద్రంగా మదన పల్లి నుంచి జిల్లా యంత్రాంగం కొలువుదీరడం సంతోషంగా ఉందన్నారు. అన్నమయ్య జిల్లాను అభివృద్ధిపథకంలోఅగ్రగామిగా నిలుదామన్నారు.

క్రైం కార్నర్

ట్రాక్టర్ బోల్తా : డ్రైవర్‌కు గాయాలు

ప్రజాశక్తి-మదనపల్లె అర్బన్

ట్రాక్టర్ బోల్తా పడిన ఘటనలో డ్రైవర్ తీవ్రంగా గాయపడ్డాడు. ఈ సంఘటన గురువారం మదనపల్లె మండలంలో జరిగింది. బాధితుడి కుటుంబ సభ్యుల కథనం మేరకు.. కోళ్లబైలు గ్రామం, దిగువపల్లెకు చెందిన బాబురెడ్డి ట్రాక్టర్‌లో మదనపల్లికి బయలుదేరాడు. మార్గమధ్యంలోని మేకలవారిపల్లి మార్గంలోని ఘాట్ రోడ్డులో ట్రాక్టర్ అదుపు తప్పి బోల్తా పడింది. ఈ ఘటనలో తీవ్రంగా గాయపడ్డ బాధితుడిని స్థానికులు వెంటనే మదనపల్లె ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. పరీక్షించిన వైద్యులు ప్రథమ చికిత్స అనంతరం తిరుపతికి రెఫర్ చేశారు. తాలూకా పోలీసులు విచారణ చేపట్టారు.